ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్ : నాగేంద్ర   పేజీలు : 4   సంపుటి : 1   - సంచిక 227   ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం 27- 11 - 2024   వెల-6




# అమరావతిలో డీప్ టెక్నాలజీ బిల్డింగ్

నూతన ఐటీ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష
డీప్ టెక్నాలజీ బిల్డింగ్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న సీఎం
భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీదేనని వెల్లడి
సమీక్షకు హాజరైన ఐటీ మంత్రి నారా లోకేశ్

హైదరాబాద్ నగరానికి హైటెక్ సిటీ ఎలా వన్నె తెచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే, ఏపీ రాజధాని అమరావతిలోనూ హైటెక్ సిటీ తరహాలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ బిల్డింగ్ నిర్మించేందుకు ఏపీ ప్రభు త్వం సిద్ధమైంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికా రులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ నూతన ఐటీ పాలసీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీప్ టెక్నాలజీ బిల్డింగ్ అంశం ప్రస్తావనకు వచ్చింది. గతంలో హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు హైటెక్ సిటీ తీసుకువచ్చామని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని, డీప్ టెక్నాలజీతో కలిగే అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ దిశగా అమరావతిలో డీప్ టెక్నాలజీ భవనం నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా, ఈ సమీక్ష సమావేశంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

కృష్ణా జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన
4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వెల్లడి
24 గంటల్లోపు నగదు జమ చేసేలా సంస్కరణలు తీసుకొచ్చామని వివరణ

2లో



# ఆర్టికల్ 370 రద్దే రాజ్యాంగ పరిరక్షణ!

## సదా రాజ్యాంగ రక్షణలో నరేంద్ర మోదీ

హక్కులను గౌరవిస్తూ నారీ శక్తి బిల్లు
ట్రిపుల్ తలాక్‌కు రాజ్యాంగబద్ధంగానే సమాధానం
అయోధ్య వివాదానికి అలాగే చెక్ పెట్టారని కామెంట్
ట్విట్టర్‌లో బీజేపీ ఆసక్తికర పోస్ట్




రాజ్యాంగ వజ్రోత్సవాల వేళ బీజేపీ ఆసక్తికర ట్వీట్ చేసింది. రాజ్యాంగాన్ని గౌరవాన్ని కాపాడుతూ మోదీ ప్రజా యోగ్యమైన పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నారని పేర్కొంది.

## రాజ్యాంగమే మూలస్తంభం




ఇది మన పవిత్ర గ్రంథం
ప్రగతిశీల సూత్రాలు పొందుపర్చారు
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

04

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామా..

రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌కు రాజీనామా లేఖ సమర్పించిన షిండే
తదుపరి ప్రభుత్వం ఏర్పడే వరకు కేర్ టేకర్ సీఎంగా కొనసాగనున్న షిండే
తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై వీడని సందిగ్ధత






## ఏపీ సహా 4రాష్ట్రాలలో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు

ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
అదే రోజున ఓట్ల లెక్కింపు

ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించిన షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసింది. రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు అని షెడ్యూల్ లో పేర్కొన్నారు. డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల

-మిగతా2లో




# 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం

గజేంద్రసింగ్ షెకావత్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందన్న పవన్
తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వ్యాఖ్య
రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్న పవన్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఆయన భేటీ కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్రసింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు.

## భారత రాజ్యాంగమే మహోత్సరమైన రాజ్యాంగం మంత్రి సవిత



విజయవాడ చీఫ్ బ్యూరో నవంబర్ 26 రిపబ్లిక్ న్యూస్) ప్రపంచంలోనే అత్యు న్నత భారత రాజ్యాంగం గొప్ప దని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు 75వ రాజ్యాంగం దినో త్సవం సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

## భారత రాజ్యాంగమే మహోత్సరమైన రాజ్యాంగం మంత్రి సవిత



విజయవాడ చీఫ్ బ్యూరో నవంబర్ 26 నంది పత్రిక ప్రపంచంలోనే అత్యు న్నత భారత రాజ్యాంగం గొప్ప దని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవిత అన్నారు 75వ రాజ్యాంగం దినో త్సవం సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామా..




రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌కు రాజీనామా లేఖ సమర్పించిన షిండే
తదుపరి ప్రభుత్వం ఏర్పడే వరకు కేర్ టేకర్ సీఎంగా కొనసాగనున్న షిండే
తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై వీడని సందిగ్ధత

2లో

# 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్'

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' అనే నూతన పథకానికి పచ్చజెండా ఊపింది. స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్ కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకానికి ఆమోదం తెలిపింది. 2025, 2026, 2027 వరుసగా మూడు క్యాలెండర్ సంవత్సరాలకు గానూ మొత్తం రూ.6,000 కోట్ల బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఈ పథకం పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుందని, వినియోగం సులభంగా ఉంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్ధిని పొందేలా చూస్తామని తెలిపారు. ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' విశేషాలు ఇవే..**

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ స్కీమ్ ద్వారా రీసెర్చ్ స్కాలర్‌లకు వనరులు మెరుగుపడనున్నాయి. దేశ విద్యారంగంలో పరిశోధన ఆధారిత సంస్కృతి పెంపొందుతుంది. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడనుంది. ఇప్పటికే ఉన్న 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వంటి కార్యక్రమాలకు ఊతం ఇవ్వనుంది.

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం.. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్‌లతో సమన్వయం చేస్తారు. దీంతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 6,300 ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతారని అంచనాగా ఉంది. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...

లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి.

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. మరోవైపు పవన్ కల్యాణ్ ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర జలశక్తి మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రితో భేటీ కానున్నారు. రేపు పార్లమెంట్ లో ప్రధాని మోదీతో సమావేశం కాబోతున్నారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామా..

మహారాష్ట్ర కాబోయే ముఖ్యమంత్రి విషయంలో ఉత్కంఠ కొనసాగుతున్న వేళ శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే సీఎం పదవికి నేడు రాజీనామా చేశారు. అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తన రాజీనామా లేఖను అందించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు షిండే కేర్ టేకర్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 288 స్థానాలకు గాను 235 సీట్లు సాధించి రికార్డు సృష్టించింది. అయితే, తదుపరి సీఎం ఎవరన్న దాని విషయంలో ఇంకా ఓ స్పష్టతకు రాలేకపోతోంది.

శివసేన మాత్రం షిండేనే ప్రభుత్వాన్ని నడిపిస్తారని చెబుతుండగా, దేవేంద్ర ఫడ్నవీస్‌కే ఆ చాన్స్ ఉందని బీజేపీ వర్గీయులు అంటున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 132 స్థానాలు గెలుచుకోగా, శివసేన, ఎన్సీపీ వరుసగా 57, 41 స్థానాల్లో విజయం సాధించాయి.

## భారత రాజ్యాంగమే మహోత్సరమైన రాజ్యాంగం మంత్రి సవిత



సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మార్గదర్శకాలతో అందరికీ సమన్యాయం అందాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అలాంటి రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భముగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో మతాలు, కులాలు, జాతులు మధ్య తేడా లేకుండా మనం ముందుకు సాగుతున్నామంటే దానికి కారణం మన భారతదేశ రాజ్యాంగమేని అటువంటి మహత్తరమైన రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తు ప్రతి ఒక్కరు చేసుకోవాలని దేశానికి ప్రామాణికం రాజ్యాంగమే అన్నారు మనకు రాజ్యాంగాన్ని అందజేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు .

## రైతు సేవా కేంద్రాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం లో పునాదిపాడు, కోలవెన్ను రైతు సేవా కేంద్రాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయిందని వెల్లడించారు. వర్షాలు, తుపాను వచ్చే పరిస్థితి కనపడటం వల్ల రైతులు ఆవేదన చెందుతున్న సందర్భంలో మిల్లుల వద్దకు హడావిడిగా తరలించే ప్రయత్నంలో గోతాలు కానివ్వండి, లారీ ట్రాన్స్ పోర్ట్ కానివ్వండి... ఈ సమస్యలు అధిగమించడానికి అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చినట్టు తెలిపారు.

కచ్చితంగా రైతుకు ప్రాధాన్యమిచ్చి వారి కోరిన విధంగా వారికి అందుబాటులో దగ్గరలో ఉన్న మిల్లులకు తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించామని నాదెండ్ల చెప్పారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎక్కడైతే ధాన్యం కొనుగోలు చేస్తున్నామో వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా 24 నుంచి 48 గంటల్లోపే కల్లాల దగ్గర ఉన్న ధాన్యం మిల్లుల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు.

"ధాన్యం కొనుగోలు అవ్వగానే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసి కొన్ని సంస్కరణలను తీసుకొచ్చాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన రాష్ట్రంలో అనేకమంది కౌలు రైతులు కాబట్టి వారికి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, కౌలు రైతుల విషయంలో పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి రైతుని ఆదుకునే విధంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది" అన్నారు.

అనంతరం కంకిపాడు మండలం దావులూరు గ్రామంలోని బాలాజీ రైస్ మిల్ మంత్రి సందర్శించారు. అక్కడ రైతు సమస్యలను విన్న మంత్రి.... రైస్మిల్ యజమానులు రైతులకు సహకరించాలన్నారు.

## మంత్రి కి ధన్యవాదములు తెలిపిన నంద్యాల న్యాయవాదులు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26. . రిపబ్లిక్ న్యూస్**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖద్వారమైన కర్నూలుకు హైకోర్టు బెంచి గురించి ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా




చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మరియు నంద్యాల శాసనసభ్యులు శ్రీ ఎన్.ఎం.డి ఫరూక్ కి ధన్యవాదాలు తెలిపిన నంద్యాల తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగ హక్కుల ప్రకారం నడుచుకోవాలని రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ న్యాయవాదుల పోరాట విజ్ఞప్తుల మేరకు హైకోర్టు బెంచి ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నంద్యాల న్యాయవాదులు న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని శాలువాతో సన్మానించి స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు, ఖలీల్, శీలం రాజేశ్వర్ రెడ్డి, భూమా వెంకట్ రెడ్డి, డి ప్రతాపరెడ్డి, పుసులూరు ప్రసాద్ రెడ్డి, యాగంటి పల్లె మధు యాదవ్, ఫ్రీల్యాండ్స్ జర్నలిస్టు మరియు అడ్వకేట్ బాలస్వామి, సాయిబాబా నగర్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు అడ్వకేట్ సాయిరాం, అడ్వకేట్ బాపనపల్లి నరేందర్ రెడ్డి , రామచంద్రుడు ,డి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కే.సి.కెనాల్ వర్క్ చార్జుడ్ ఉద్యోగుల సంఘానికి నంద్యాల జిల్లా నూతన అధ్యక్షుడుగా జె.నాగేశ్వరుడు ఎన్నిక డి.సత్యవతి(ఎన్నికల అధికారి)



**పాములపాడు నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల పట్టణంలోని, వాటర్ భవన్లో జరిగిన ఎన్నికలలో కె.సి.కెనాల్ వర్క్ ఛార్జుడ్ ఉద్యోగుల సంఘానికి నంద్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా జె.నాగేశ్వరుడు ని, ప్రధాన కార్యదర్శిగా డి.దస్తగిరి ని, మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి, డి.సత్యవతి తెలియజేసారు. కేసి.కెనాల్ ఉద్యోగుల సంఘానికి నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జె.నాగేశ్వరుడు పాములపాడు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి లు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తూరు సుబ్బరాయుని ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు..!



**పాణ్యం, నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం నాల్గవ మంగళవారము పురస్కరించుకొని భక్తులు విశేషంగా పాల్గొని స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్న సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, విశేషంగా రాహుకాల పూజలు, మహా నైవేద్యం, మహా మంగళహారతి అందించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి ఎస్సై నగీన




**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 రిపబ్లిక్ న్యూస్** తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని పోగొట్టుకోకూడదని వారి ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థుల పైన ఉందని పట్టణ ఎస్ఐ నవీన అన్నారు మంగళవారం పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శివరామయ్య అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ నగిన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ మీ మొబైల్ ద్వారా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ చూస్తూ చాలా మంది

విద్యార్థులు (యువత) చెడు అలవాట్లకు బానిస అవుతున్నారు. లోన్ యాప్ ద్వారా వచ్చే మెసేజ్ లను మీరు గుడ్డిగా నమ్మవద్దు,సైబర్ నేరగాళ్ల చేతుల్లో నష్టపోకుండా సూచనలు సలహాలు ఇచ్చారు.భారత రాజ్యాంగం గురించి, అధ్యాపకులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.గంగన్న, డా.సుదారాణి,డా.రాజు, ఆ విజయలక్ష్మి,నాగమస్తాన్,డా.జయచంద్రుడు,డా.సుబ్బయ్య,

ఉసెనయ్య, వెంకటేష్, మరియు పోలీసు సిబ్బంది నాగశేకర్, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## వర్మకు నిరాశ... ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

### అరెస్ట్ భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిన వర్మ
### వర్మ కోసం గాలిస్తున్న ఒంగోలు పోలీసులు
### ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు

పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో సినీ నిర్మాత రామ్ గోపాల్ వర్మ అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి, అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్మపై విశాఖ, గుంటూరు, ఒంగోలు జిల్లాల్లో పోలీసు కేసులు నమోదయ్యాయి. విచారణకు హాజరు కావాలంటూ ఒంగోలు పోలీసులు వర్మకు రెండు సార్లు నోటీసులు జారీ చేశారు. అయితే, వర్మ పోలీసు విచారణకు హాజరు కాలేదు. ఆయన కోసం ఒంగోలు పోలీసులు తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో గాలిస్తున్నారు.

మరోవైపు, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో వర్మ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను ఈరోజు హైకోర్టు విచారించింది. తదుపరి విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. దీంతో, బెయిల్ వస్తే స్వేచ్ఛగా బయటకు రావచ్చని భావిస్తున్న వర్మకు నిరాశ ఎదురయింది. ముందస్తు బెయిల్ పై హైకోర్టు తీర్పు వెలువడేంత వరకు వర్మ అజ్ఞాతంలోనే ఉండే అవకాశం ఉంది.

వర్మ అజ్ఞాతంలో ఉన్నప్పటికీ ఆయన ట్విట్టర్ హ్యాండిల్ మాత్రం యాక్టివ్ గా ఉంది. 23న కోయంబత్తూరులో షూటింగ్ లో పాల్గొన్నట్టు నటులతో దిగిన ఫొటోలను వర్మ షేర్ చేశారు




## జూదం ఆడుతున్న పది మంది అరెస్టు



### రూ. 1.28 లక్షల స్వాధీనం
### -5 ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లు సీజ్

**మంత్రాలయం, రిపబ్లిక్ న్యూస్::** జూదం ఆడుతున్న పది మందిని అరెస్టు చేసి రూ. 1.28 లక్షలను స్వాధీనం చేసుకుని, 5 ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రామాంజులు, ఎస్సై పరమేష్ నాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్ లో నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రాలయం మండల పరిధిలోని బూదూరు గ్రామ సమీపంలోని పంపౌస్ దగ్గర ఆదోని కి చెందిన తిమ్మయ్య, ఎమ్మిగనూరు మండలం, ఆదోని కి చెందిన పింజరి హుసేన్, కురువ వీరేష్, వెంకటాపురం కు చెందిన బోయ రామకృష్ణ, కర్నాటక రాష్ట్రం, రాయచూరు జిల్లా, మదర్కల్ గ్రామానికి చెందిన పూజారి మల్లేష్, ఎమ్మిగనూరు కు చెందిన ఆనంద్, ఆదోని మండలం, బసాపురం గ్రామానికి చెందిన మాల గంగన్న, కర్నాటక రాష్ట్రం, రాయచూరు కు చెందిన బసన్న గౌడు జూదం ఆడుతుండగా పోలీసు సిబ్బంది తో దాడులు చేసి పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులకు మొదటి బడి అంగన్వాడి

**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** విద్యార్థులకు మొదటి బడి అంగన్వాడి కేంద్రమని అంగన్వాడి కార్యకర్త విజయలక్ష్మి అన్నారు. మంగళవారం కోట కందుకూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు గర్భవతులు చిన్నారుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. చిన్నారులను చిన్నతనం నుంచే బడికి అలవాటు చేయాలన్నారు. తద్వారా వారు క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించుటకు అలవాటు పడతారన్నారు. గర్భిణీలకు బాలింతలకు నిర్ణీత సమయంలో ఆరోగ్య కార్యకర్తలు టీకాలు వ్యాక్సిన్లు మరియు ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడి చిన్నారులకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారాన్ని తమ అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్నామన్నారు. పిల్లల ఎత్తు బరువు కొలతలను తీసుకుంటున్నామన్నారు. టి హెచ్ ఆర్ పిల్లలకు, గర్భవతులకు బాలింతలకు, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార సరుకులను అందిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు బాలింతలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు



# పాములపాడులో 75వ వజ్రోత్సవ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**పాములపాడు నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):-** నందికొట్కూరు నియోజకవర్గంలోని, పాములపాడు బస్టాండ్ లో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పాములపాడులో 75వ వజ్రోత్సవ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ వజ్రోత్సవ దినోత్సవం వేడుకలను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జాతీయ బీసీ సంఘం కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు, మాల మహానాడు నాయకులు డాక్టర్ ఎర్రన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల. అబ్రహం, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీలం. శ్రీనివాసులు, తదితర నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మరియు ఏడు మంది సభ్యులతో కూడిన కమిటీ ప్రపంచ దేశాలన్నీ తిరిగి భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగింది అన్నారు. ఈ భారత రాజ్యాంగం, 1949, నవంబర్- 26 తేదిన ఆమోదం పొందడం జరిగిందన్నారు. సరిగ్గా ఈ నవంబర్-26 వ తేది, 2024 మంగళవారం నాటికీ 75 సంవత్సరాలు కావస్తున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని, పాములపాడు మండలంలోని, స్థానిక అంబేద్కర్ విగ్రహము ముందు ప్రస్థానంలో దేశం సాధించిన విజయాలు, అపజయాలు, అనుభవాలు, గుణ పాఠాలు అన్న అంశముపై మహోత్తరమైన, మహోన్నతమైన విజయవంతముచే మనమందరము కులమతాలకు అతీతంగా, రాజకీయాలకతీతంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని కోలుకోలేనంతగా దెబ్బతీసింది అన్నారు. శాసనాలు రూపొందించడంలో మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి, పార్లమెంటులో ప్రతిపక్షాలను ఏదో ఒక నెపముతో సభ నుంచి బయటకు పంపించి, బిల్లులు ఆమోదించి, రాజ్యాంగ ఉల్లంఘన చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ దుస్పరిపాలన చట్టాలను ఆయుధాలుగా వాడుకోనీ, అధికార దుర్వినియోగాన్ని విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. చివరికి దేశ ప్రజలు న్యాయ వ్యవస్థల మీదే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఈనాడు మన రాజ్యాంగ స్ఫూర్తికి, విరుద్ధంగా మన దళిత జాతులను, అణిచివేయబడుతూ కొన్ని సామాజిక వర్గాలు, మనువాదుల కొమ్ముకాస్తూ, మనువాదు రాజకీయాలకు అడులకు, మడుగులోత్తుతూ వాళ్ళ కాళ్ళ కింద నీళ్లు తాగుతూ, తోటి సామజిక వర్గాలకు అన్యాయం చేస్తూ, వాళ్ళ మనువాద రాజకీయాలకు, వంత పాడుతున్నారన్నారు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ లు అంటే బహుజనులు అందరూ ఒకటై, మన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకుందాం అని అన్నారు. ఈ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదే అని అన్నారు. రిజర్వేషన్ లు, అనే పదానిని, మనువాదులు తమ కుట్రల ద్వారా కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ వారి రాజకీయ లబ్ధి పొందుతున్నారు. ఇందుకు నిదర్శనమే మన దేశంలోనే మణిపూర్, తదిత బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమాయకులు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.తప్పుడు వాదన ప్రచారానికి గ్లోబల్ ప్రచారం చేసి, ప్రాతినిధ్యం వహించే వర్గాలను చులకన చేస్తూ, అవమాన పరుస్తూ, మనలని, మానసికంగా క్రుంగ దిస్తున్న. పరిస్థితి మనం కూడా అదే నిజమని, అజ్ఞానులకు, మూరు?లకు, వంత పాడుతున్నామన్నారు. గంగిరెద్దులుగా, తలలు ఊపుతూ, చారిత్రక నిజాలను, తెలుసుకోకుండా చిల్లర మల్లర సంఘాలను, అడుక్కొని తినే సంస్థలను దిశా దశ లేని,



ఉద్యమాలను పోరాటాలను,ముందుచూపి దూరదృష్టి, దార్మానికత, సమిష్టి సమాభావం, శాస్త్రీయ, దృక్పత్వం, హేతువాదం మనువాదం విచారణ మరియు సంస్కరణల స్ఫూర్తి, సామ్యవాద లౌకికవాద, ప్రజాస్వామ్య భావన ఆలోచన ఏ మాత్రం లేని, దోపిడీ, పిడన వంచన, అణిచివేత ఆధిపత్య వివక్ష బుస్వామ్య, పెట్టుబడి దారి పెత్తందరి, మనువాద పార్టీలను వెంటనే విడిచి పెడుదాం అన్నారు. ఆ మహనీయుల ఉన్నత, అత్యున్నత. మహోన్నత ఆశయాల సాధన కోసం పోరాడుదాము అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి డి.ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వాములు, మాల మహానాడు తాలూకా కార్యదర్శి కలపండి.నాగరాజు, మాల మహానాడు మండల కార్యదర్శి ఎం.వినోద్ కుమార్, అంబేద్కర్ యువసేన నాయకులు డక్కా.శ్రీకాంత్, కలబండి.మోసే, మాల మహానాడు నాయకుడు ఇస్కాల జాన్ బాబు, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మహిళా నాయకులు మాణిక్యమ్మ, టిడిపి నాయకులు ముద్రగడ శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మేకల. సుధాకర్, మహబూబ్ బాషా, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం...

# భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది..

## . ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా

**నంద్యాల నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):**

భారతదేశ రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి కాబడిన సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో స్థానిక బొమ్మల సత్రం సర్కిల్ నందు ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైసిపి నాయకుడు రామలింగారెడ్డి, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్ ,సమ్మద్ ,మాజీ కౌన్సిలర్స్ అనిల్ అమృతరాజ్, జాకీర్ హుస్సేన్ వైసీపీ నాయకులు కారు రవికుమార్, శ్రీరాములు, కాసిం, ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ రవి, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ... ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపబడిన భారతదేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి, ఆ రాజ్యాంగాన్ని ఆమోదించిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గొప్ప స్ఫూర్తి నిచ్చే మాటలను ప్రతి ఒక్కరు గ్రహించి దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో విభిన్న మతాలు, జాతులు భాషలు ఉన్నాయని అందరినీ అన్ని వర్గాల వారిని సమానంగా ఉంచేందుకు రాజ్యాంగాన్ని రూపొందించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయ్యా అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మహానేత డాక్టర్ అంబేద్కర్ పేదరికంలో ఉన్నను ఎంతో కష్టపడి అత్యున్నత చదువులను చదివి ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలను గడిచారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలో ఉన్నతమైనదిగా



గుర్తింపబడిందని అందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని అనుసరించి జీవించాలని కోరారు. కుల మతాలు విభిన్న జాతులు, విభిన్న భాషలు, భిన్నభావాలు కలిగిన భారత దేశంలో ప్రజలందరినీ ఏక తాటిపై తీసుకువచ్చి అన్ని వర్గాల వారు సమానంగా ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తిని కలిగి భారతదేశ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు...

# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ సాధించిన నంద్యాల క్రీడాకారులు



12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు.

## విజేతలను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):** గత ఆదివారం ప్రొద్దుటూరు లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ జీత్ కునే డో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల క్రీడాకారులు 12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ,నవీన్, జయచంద్ర లను అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి 350 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్న రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల కరాటే మాస్టర్ల ఉన్నత శిక్షణ వలన నంద్యాల క్రీడాకారులు ఏకంగా మొత్తం 39 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. కరాటే క్రీడ విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపుతుందని, ఏకాగ్రత ,క్రమశిక్షణ,విజయకాంక్ష పెంచుతుందని,గెలుపు ఓటములను సానుకూల దృక్పథంతో స్వీకరించే తత్వం అలవడుతుందన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు కరాటే మాస్టర్ బాలకృష్ణ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలోఘనంగా "రాజ్యాంగదినోత్సవం"


## రాజ్యాంగం అమలు ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు ఆళ్లగడ్డ జిల్లా అయిదవ అదనపు న్యాయమూర్తి

**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్ :** భారత రాజ్యాంగం అమలు ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు లభించాయని ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజ్ఞ కళాశాలలో75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగాఆంధ్ర ప్రదేశ్రైవేట్ అండ్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ ఆధ్వర్యంలో అపుష్ప ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి యస్ మురళీకృష్ణ, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్, ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్ పర్సన్ శ్రీమతి హేమలత రెడ్డి, కరస్పాండెంట్ పాల్గొని భారత రాజ్యాంగం చిత్రపటానికి పూలమాలలు వేశారుఈ సందర్భంగావారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత మన అందరి పై




ఉందన్నారు. రాజ్యాంగానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు, బాధ్యతలను నిర్వర్తించాలన్నారు.

భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని కొనియాడుతూ భారత రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదని ఉన్నతమైనదని కొనియాడుతూ మన రాజ్యాంగం ఏ ఉద్దేశంతో అయితే రాయబడిందో ఈ, ఏ ఆకాంక్షలు నెరవేర్చడానికి వ్రాయబడిందో, ప్రతి ఒక్కరూ కూడా వారి విద్యుత్ ధర్మాన్ని చక్కగా నిర్వర్తించి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు విద్యార్థులు దేశ సంపద తెలుపుతూ విద్యార్థులు రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల సామాజిక సామాజికపరంగా అవగాహన పెంచుకొని భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని



చదువుతోపాటు సంస్కారవంతులుగా రాణించి దేశ అభివృద్ధికి సేవ ఎలా చేయాలి సంకల్పం లక్ష్యంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు వారు భారత రాజ్యాంగం విశిష్టత గురించి రాజ్యాంగంలోని విధుల గురించి హక్కుల గురించి ప్రభుత్వం ప్రజలు న్యాయస్థానం గురించి భారత రాజ్యాంగంలోని ముఖ్యమైన విషయాలు తెలుపుతూ దేశభక్తిలో స్ఫూర్తిగా నిలవాలన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి శివప్రసాద్ రాజ్యాంగం గురించి చాలా విషయాలు చెప్పారు భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా న్యాయమూర్తి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణనీ విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి కాశీ ప్రసాద్ ని అమిర్ భాష శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పాములపాడు మండల పిఆర్ టి యు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక.

## పాములపాడు మండల పి.ఆర్. టీ.యూ. అధ్యక్షుడిగా ఆర్.మదన్మోహన్ రెడ్డి:










**పాములపాడు నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడులోని, ఎంపియుపి ఉర్దూ పాఠశాలలో పాములపాడు మండల పిఆర్టియు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్. చాంద్ బాషా తెలియజేశారు. ఈ పి ఆర్ టి యు మండల కమిటీ ఎన్నికల పరిశీలకులుగా సయ్యద్. చాంద్ భాష, ఎన్నికల అధికారిగా కె.హుస్సేన్ సాహెబ్, స్టేట్ కౌన్సిలర్లుగా దామరేకుల.రవి, వీళ్లందరి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పాములపాడు మండల పిఆర్టియు నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఆర్.మదన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.హరినాథ్ బాబు, మండల అసోసియేట్ అధ్యక్షులుగా కే.రమణయ్య, ఉపాధ్యక్షులుగా బి.సాయిరాం, మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్. జరీనా బేగం, కార్యదర్శులుగా టీ. వెంకటకృష్ణ కుమార్, కాశీశ్వరుడు, మహిళ కార్యదర్శిగా షాహెదా బేగం, జిల్లా కౌన్సిలర్లుగా వి. వెంకటసుబ్బయ్య, పి.నాగమయ్య, వి.నాగ శ్రీనివాసులు లను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరందరూ కలిసి 30% ఐ.ఆర్. ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డీఎలను వెంటనే ఇవ్వాలని, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, ఈ ఎల్ ల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు అత్తావూర్ రహిమాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.


## పాములపాడులో 75వ వజ్రోత్సవ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**పాములపాడు నవంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):-** నందికొట్కూరు నియోజకవర్గంలోని, పాములపాడు బస్టాండ్ లో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పాములపాడులో 75వ వజ్రోత్సవ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ వజ్రోత్సవ దినోత్సవం వేడుకలను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జాతీయ బీసీ సంఘం కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు, మాల మహానాడు నాయకులు డాక్టర్ ఎర్రన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల. అబ్రహం, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీలం. శ్రీనివాసులు, తదితర నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మరియు ఏడు మంది సభ్యులతో కూడిన కమిటీ ప్రపంచ దేశాలన్నీ తిరిగి భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగింది అన్నారు. ఈ భారత రాజ్యాంగం, 1949, నవంబర్- 26 తేదిన ఆమోదం పొందడం జరిగిందన్నారు. సరిగ్గా ఈ నవంబర్-26 వ తేది, 2024 మంగళవారం నాటికీ 75 సంవత్సరాలు కావస్తున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని, పాములపాడు మండలంలోని, స్థానిక అంబేద్కర్ విగ్రహము ముందు ప్రస్థానంలో దేశం సాధించిన విజయాలు, అపజయాలు, అనుభవాలు, గుణ పాఠాలు అన్న అంశముపై మహోత్తరమైన, మహోన్నతమైన విజయవంతముచే మనమందరము కులమతాలకు అతీతంగా, రాజకీయాలకతీతంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని కోలుకోలేనంతగా దెబ్బతీసింది అన్నారు. శాసనాలు రూపొందించడంలో మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి, పార్లమెంటులో ప్రతిపక్షాలను ఏదో ఒక నెపముతో సభ నుంచి బయటకు పంపించి, బిల్లులు ఆమోదించి, రాజ్యాంగ ఉల్లంఘన చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ దుస్పరిపాలన చట్టాలను ఆయుధాలుగా వాడుకోనీ, అధికార దుర్వినియోగాన్ని విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. చివరికి దేశ ప్రజలు న్యాయ వ్యవస్థల మీదే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఈనాడు మన రాజ్యాంగ స్ఫూర్తికి, విరుద్ధంగా మన దళిత జాతులను, అణిచివేయబడుతూ కొన్ని సామాజిక వర్గాలు, మనువాదుల కొమ్ముకాస్తూ, మనువాదు రాజకీయాలకు అడులకు, మడుగులోత్తుతూ వాళ్ళ కాళ్ళ కింద నీళ్లు తాగుతూ, తోటి సామజిక వర్గాలకు అన్యాయం చేస్తూ, వాళ్ళ మనువాద రాజకీయాలకు, వంత పాడుతున్నారన్నారు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ లు అంటే బహుజనులు అందరూ ఒకటై, మన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకుందాం అని అన్నారు. ఈ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదే అని అన్నారు. రిజర్వేషన్ లు, అనే పదానిని, మనువాదులు తమ కుట్రల ద్వారా కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ వారి రాజకీయ లబ్ధి పొందుతున్నారు. ఇందుకు నిదర్శనమే మన దేశంలోనే మణిపూర్, తదిత బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమాయకులు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.తప్పుడు వాదన ప్రచారానికి గ్లోబల్ ప్రచారం చేసి, ప్రాతినిధ్యం వహించే వర్గాలను చులకన చేస్తూ, అవమాన పరుస్తూ, మనలని, మానసికంగా క్రుంగ దిస్తున్న. పరిస్థితి మనం కూడా అదే నిజమని, అజ్ఞానులకు, మూరు?లకు, వంత పాడుతున్నామన్నారు. గంగిరెద్దులుగా, తలలు ఊపుతూ, చారిత్రక నిజాలను, తెలుసుకోకుండా చిల్లర మల్లర సంఘాలను, అడుక్కొని తినే సంస్థలను దిశా దశ లేని, ఉద్యమాలను పోరాటాలను,ముందుచూపి దూరదృష్టి, దార్మానికత, సమిష్టి సమాభావం, శాస్త్రీయ, దృక్పత్వం, హేతువాదం మనువాదం విచారణ మరియు సంస్కరణల స్ఫూర్తి, సామ్యవాద లౌకికవాద, ప్రజాస్వామ్య భావన ఆలోచన ఏ మాత్రం లేని, దోపిడీ, పిడన వంచన, అణిచివేత ఆధిపత్య వివక్ష బుస్వామ్య, పెట్టుబడి దారి పెత్తందరి, మనువాద పార్టీలను వెంటనే విడిచి పెడుదాం అన్నారు. ఆ మహనీయుల ఉన్నత, అత్యున్నత. మహోన్నత ఆశయాల సాధన కోసం పోరాడుదాము అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి డి.ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వాములు, మాల మహానాడు తాలూకా కార్యదర్శి కలపండి.నాగరాజు, మాల మహానాడు మండల కార్యదర్శి ఎం.వినోద్ కుమార్, అంబేద్కర్ యువసేన నాయకులు డక్కా.శ్రీకాంత్, కలబండి.మోసే, మాల మహానాడు నాయకుడు ఇస్కాల జాన్ బాబు, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మహిళా నాయకులు మాణిక్యమ్మ, టిడిపి నాయకులు ముద్రగడ శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మేకల. సుధాకర్, మహబూబ్ బాషా, తదితరు నాయకులు పాల్గొన్నారు.




## భారత రాజ్యాంగ దినోత్సవం.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా.



కర్నూలు, నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :: భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కర్నూలు అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా మాట్లాడుతూ మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకువచ్చారన్నారు.

రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు.

అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, నారాయణ, జావేద్. ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నంద్యాల క్రైం, నవంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల మండలం పెట్నికోటలో అనుమానాస్పద స్థితిలో పామిడి రమేశ్ (43) మంగళవారం తెల్లవారుజామున ఇంటిలో మృతి చెందాడు. రమేశ్, అతని భార్య రమాదేవి రాత్రి ఇంటిలో నిద్రపోయారు. తెల్లవారేసరికి మృతిచెంది ఉన్నాడు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో అనుమానాస్పద స్థితిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ రమేశ్ బాబు తెలిపారు.

### ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.




వెలుగోడు నవంబర్ 26 రిపబ్లిక్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, 75వ రాజ్యాంగ దినోత్సవం వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులచే ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మొయినుద్దీన్ ,రవిశంకర్ శర్మ లు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ మన రాజ్యాంగ నిర్మాణం కోసం ప్రపంచ దేశాలలోని రాజ్యాంగ లను అవగాహన చేసుకుని ప్రపంచంలోనే గుర్తింపు వచ్చేలా మన రాజ్యాంగాన్ని రచించారన్నారు.ఆ రాజ్యాంగం తోనే నేడు మన భారత దేశంలో అన్ని రకాల ఎన్నికలు, న్యాయస్థానాలు, ఉద్యోగాల భర్తీ, విద్యా, వైద్యం ,వ్యాపారం తదితర అంశాలను సాఫీగా సాగుతున్నాయి అన్నారు.మన రాజ్యాంగాన్ని ప్రామాణికంగా ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరించాయి అని అన్నారు అన్నారు.ఆ మహా మేధావిని అందరూ గుర్తించవలసిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో %ాబ్ర్ఘఅఎఅఅస్త్ర% అహ్మద్ హుస్సేన్, పాపన్న, ఎం ఎం డి పై జుల్లా తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పేపర్ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన వాజ్యం కొట్టివేత.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



నంద్యాల ప్రతినిధి, నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :: భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునః ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసినట్లు జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ డాక్టర్ కె.ఎ. పాల్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని అన్నారు. పిటిషన్ ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందన్నారు. పిటిషనర్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఎన్నికల్లో ఈవీఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత రాజ్యాంగం కీలకపాత్ర.




### కలెక్టరేట్ లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

### జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.

నంద్యాల ప్రతినిధి, నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :: 1949 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం ( కాంస్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ) అమలులోకి వచ్చిందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డిఆర్ఓ రాము నాయక్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డీఎస్ఓ వెంకట్రాముడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, సిపిఓ వేణుగోపాల్ ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగం ( కాంస్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ) ఏర్పాటైనప్పటికీ 1950 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందన్నారు. భవిష్యత్తులో ప్రజల హక్కుల రక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని... రాజ్యాంగంలోని మార్గదర్శకాల మేరకే పనులు చేయాల్సి ఉంటుందన్నారు. రాజ్యాంగ బద్ధంగానే అసెంబ్లీ, పార్లమెంట్లలో నూతన విధానాలను ప్రవేశపెట్టి ఆమేరకే అమలు చేయడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం ముందు ఏ విజన్ తో అయితే రాజ్యాంగంలో విధివిధానాలు ప్రవేశపెట్టారో ఆమేరకే కొనసాగిస్తూ అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగంలో ఏ చిన్న అంశాన్ని చేర్చాలన్న పెద్ద ఎత్తున మేధావులతో చర్చలు నిర్వహించి పొందుపరిచారన్నారు. రాజ్యాంగ నిర్మాణ విజన్ కోసం స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో పోరాటాలు చేశారన్న విషయాన్ని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అమలుపరిచే విధానాలు, కోర్టు ఉత్తర్వులు కూడా రాజ్యాంగాన్ని అనుసరించే అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను అధికారులు, సిబ్బందిచే చేయించారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం.

### భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

### ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మనంద రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా.

నంద్యాల, నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :: భారతదేశ రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి కాబడిన సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో స్థానిక బొమ్మల సత్రం సర్కిల్ నందు ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ ఇస్సాక్ భాష, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా, వైసిపి నాయకుడు రామలింగారెడ్డి, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్ ,సమ్మద్ ,మాజీ కౌన్సిలర్స్ అనిల్ అమృతరాజ్, జాకీర్ హుస్సేన్ వైసీపీ నాయకులు కారు రవికుమార్, శ్రీరాములు, కాసిం, ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ రవి, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మనంద రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపబడిన భారతదేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి, ఆ రాజ్యాంగాన్ని ఆమోదించిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గొప్ప స్ఫూర్తి నిచ్చే మాటలను ప్రతి ఒక్కరు గ్రహించి దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో విభిన్న మతాలు, జాతులు భాషలు ఉన్నాయని అందరినీ అన్ని వర్గాల వారిని సమానంగా ఉంచేందుకు రాజ్యాంగాన్ని రూపొందించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయ్యా అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మహానేత డాక్టర్ అంబేద్కర్ పేదరికంలో ఉన్నను ఎంతో కష్టపడి అత్యున్నత చదువులను చదివి ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలను గడిచారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలో ఉన్నతమైనదిగా గుర్తింపబడిందని అందుకు



ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని అనుసరించి జీవించాలని కోరారు. కుల మతాలు విభిన్న జాతులు, విభిన్న భాషలు, భిన్నభావాలు కలిగిన భారత దేశంలో ప్రజలందరినీ ఏక తాటిపై తీసుకువచ్చి అన్ని వర్గాల వారు సమానంగా ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తిని కలిగి భారతదేశ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ కార్తీక మాస వనభోజన కార్యక్రమం.




### శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం.

### ముఖ్యఅతిథులుగా ఏపీ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ప్రముఖ న్యాయవాది,ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ టి.తులసిరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :: స్థానిక నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ డివిజన్ పంచాయతీ ఆఫీసర్ ఊడుమాల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, విజయలక్ష్మి మరియు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులచే కార్తీక మాస పూజలు, శివపార్వతులకు అభిషేకం, ఉసిరి చెట్టు పూజ, ధన్వంతరి పూజ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా నాదస్వరం, డోలు, సన్నాయి బృందం వారిచే కార్యక్రమం సభలో ఆశీనులైన వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరించడం జరిగినది. ఈ కార్తిక వన భోజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీ రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ప్రముఖ న్యాయవాది,ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ టి.తులసిరెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ప్రముఖ న్యాయవాది,టిడిపి రాష్ట్ర సెక్రెటరీ వెదుర్ల రామచంద్రరావు, టూ టౌన్ సిఐ ఇస్మాయిల్, ఆలయ చైర్మన్ ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల సుబ్బరాయుడు, గుంతనాల నాగలక్ష్మమ్మ, నాగేశ్వరరావు సర్పంచ్, టిడిపి విశ్వనగర్ 17వ వార్డు ఇంచార్జ్ యం.రామద్దయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు మనీయర్ ఖలీల్, వైసిపి విశ్వనగర్ 17వ వార్డు కౌన్సిలర్ యం. సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొని ప్రారంభించడం జరిగింది. శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ కార్తిక వనభోజనం సందర్భంగా మంత్రి ఫారుక్ మాట్లాడుతూ ఈరోజు నంద్యాలలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కార్తిక వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, నాయి బ్రాహ్మణలకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. అలాగే నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రతి సంవత్సరం ఇలాగే కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం స్టేట్ బ్యాంక్ కాలనీ నంద్యాలలో వెలసిన దేవస్థానానికి తన వంతు సహాయంగా ముందుగా దేవస్థానానికి కావలసిన రస్తా తదుపరి కళ్యాణ మండపం తదితర వసతి కార్యక్రమాలకు సహాయం అందిస్తానని సభాముఖంగా తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల




సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్ శ్రీ త్యాగరాజ స్వామి దేవస్థానానికి కావలసిన రాస్తా, తదుపరి కళ్యాణ మండపం తదితర వసతి కార్యక్రమాలకు సహాయం అందిస్తానని భరోసానివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన నాయి బ్రాహ్మణ బంధుమిత్రులకు, భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన విశిష్ట అతిధులందరిని శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడమే కాకుండా అక్కడికి విచ్చేసిన నాయి బ్రాహ్మణల కుటుంబాల పిల్లలు చదువులలో ఉత్తమ ప్రతిభను కనపరిచిన చిన్నారులందరికీ ఘనంగా సన్మానం చేయడం విశేషం.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు యం.వెంకటసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ చిందుకూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం సుబ్బరాయుడు, ట్రెజరర్, యం.రామ మద్దయ్య, సెక్రటరీ కానాల శేఖర్, దేవస్థాన అభివృద్ధి కమిటీ సోమన్న, జానకిరామ్, వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం, ఏ.ఈ.మద్దిలేటి సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ట్రెజరర్ నాగపుల్లయ్య, పరదేశి సుబ్బయ్య జర్నలిస్ట్, ఎం.నాగరాజు నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నూనెపల్లె వారు, జిల్లెళ్ల రామ్ పుల్లయ్య, తిరుపతయ్య, శ్రీనివాసులు విశ్వనగర్, ఆత్మకూరు రామకృష్ణ తదితర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

పాప్యాలి, నవంబర్ 26, రిపబ్లిక్ న్యూస్ :: ఇహపర సౌఖ్యాలు ప్రసాదించి, చతుర్విధ పురుషార్థాల సాధనకు, ఉపాసనకు అనుకూల మైన మాసం కార్తీక మాసం అని, ప్రముఖ ధార్మిక ప్రవచకులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల భాగంగా మొదటి రోజు కార్తీక మాస విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమానికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మన ఆచారాలన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, యం. రామాంజనేయులు, రంగనాథ్, కె. లక్ష్మీ రంగయ్య శెట్టి, అంకాల పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు గోపాల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com